**ఫిబ్రవరి 28, 2018**

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేది), సెక్షన్ 35A క్రింద నిర్దేశాలు - మరాఠా సహకారీ బ్యాంకు లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర**

ఆగస్టు 31, 2016 నాటి ఆదేశం ప్రకారం ప్రకారం, మరాఠా సహకారీ బ్యాంకు లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర ఆగస్టు 31, 2016 నుండి నిర్దేశాల క్రింద ఉంచబడింది. సమయానుసారంగా అట్టి నిర్దేశాలను తదుపరి ఆదేశాలతో పొడిగిస్తూ వచ్చింది. ఈ క్రమంలో చివర ఇచ్చిన ఆగస్టు 28, 2017 నాటి నిర్దేశం ఫిబ్రవరి 28, 2018 వరకు, సమీక్ష కు లోబడి పొడిగింపబడింది.

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949, సెక్షన్ 35A యొక్క సబ్ సెక్షన్ (1), సెక్షన్ 56 తో కలిపి ఉన్న అధికారాలను వినియోగించుకుని, బ్యాంకుకు ఫిబ్రవరి 28, 2018 వరకు పొడిగింపబడిన ఆగస్టు 31, 2016 నాటి నిర్దేశాన్ని ఫిబ్రవరి 26, 2018 న జారీ చేసిన ఆదేశం ద్వారా మరో 6 నెలలపాటు అంటే మార్చ్ 01, 2018 నుండి ఆగస్టు 31, 2018 వరకు రిజర్వు బ్యాంకు చేత పొడిగింపబడింది.

ఫిబ్రవరి 26, 2018 న జారీ చేసిన పొడిగింపబడిన నిర్దేశం యొక్క నకలు, బ్యాంకు యొక్క ప్రాంగణంలో, ప్రజా వీక్షణార్థం ప్రదర్శించబడినది.

జారీ చేయబడిన పై నిర్దేశాలను, బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితిలో మెరుగుదలను లేదా క్షీణతకు కొలమానంగా తీసుకోకూడదు.

అజిత్ ప్రసాద్

అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/2324**